క్లుప్తంగా

అపూర్వ సమ్మేళనం



పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004– 05 బ్యాచ్‌కి చెందిన పదో తరగతి విద్యార్థులు మంగళవారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత అందరు ఒకచోట కలుసుకొని సందడిగా గడిపారు. అనాడు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

బోథ్: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతల్‌బోరి గ్రామంలో నిర్వహించిన అఖండ హరినామా సప్తహ ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీపీ తుల శ్రీనివాస్, ముండే వినోద్, ముండే ఈశ్వర్, కేంద్రే సంతోష్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్ యాదవ్, రుక్మాన్‌సింగ్ పాల్గొన్నారు.

సన్మానం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఆర్టీసీ డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జి జనార్దన్ ఉద్యోగ విరమణ పొందగా.. ఆయనను డిపో అధికారులు, సిబ్బంది మంగళవారం సన్మానించారు. కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ సాల్మాన్ డిప్యూటీ ఆర్‌ఎం ప్రణీత్, డిప్యూటీ ఆర్‌ఎం ప్రవీణ్, డిపో మేనేజర్ కల్పన, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నేరడిగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు ఆడే వసంత్‌రావు కోరారు. మంగళవారం మండలంలోని ఆరేపల్లి, లింగట్ల, చింతగూడ, నంద్య నాయక్ తండా, అర్కగూడ, కొరటికల్(కె), కొరిటికల్(బి)గ్రామాల్లో ప్రచారం చేశారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

జైనథ్: ఓటుహక్కును తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని తహసీల్దార్ శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో రవీంద్రనాథ్, డీటీ రాజేశ్వరి, ఆర్ఐ నితిన్, ఇతర సిబ్బందితో కలిసి మండల కేంద్రంలో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజలు, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

తలమడుగు: పార్లమెంటు ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకునేలా ఓటర్లకు పోలింగ్ స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దార్ రాజమోహన్ మంగళవారం తెలిపారు. బీఎల్‌వోల ద్వారా ప్రతి ఇంటింటికీ పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు.

విజయవంతం చేయండి

నార్నూర్: ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఈనెల 2న నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సత్తు మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు.

ఆధునిక సాగు వైపు అడుగులు వేయాలి

ఇచ్చోడ: రైతులు ఆధునిక సాగువైపు అడుగులు వేయాలని వ్యవసాయ సంచాలకులు గోపి అన్నారు. మంగళవారం రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. సాగుపద్ధతులు, మెలకువల గురించి వివరించారు. శాస్త్రవేత్త అనిత, డాక్టర్ సుకృత్ కుమార్, ఏఈవోలు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్రం సుగుణను గెలిపించండి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి కోరారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని 15వ వార్డులో గల లీలానగర్, సుందరయ్యనగర్ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, మంచికట్ల ఆశమ్మ, శ్రీలేఖ, కలాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్, బీజేపీలది ఓటుబ్యాంకు రాజకీయం'

ఎదులాపురం: కాంగ్రెస్, బీజేపీలది ఓటుబ్యాంకు రాజకీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో అభ్యర్థి సక్కును గెలిపించాలని కోరారు.

'పది'లో మెరిసిన విద్యార్థులు

23 మందికి 10 జీపీఏ

తాంసి: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల, పిప్పల్‌కోటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే బండల్‌నాగాపూర్ మహాత్మా జ్యోతిబా పూలే సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన 75 మంది విద్యార్థిలలో 23 మంది 10 జీపీఏ సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు



హరిప్రియ

జైనథ్: మండలంలో పది ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండల వ్యాప్తంగా మొత్తం 13 జెడ్పీ ఉన్నత పాఠశాలు, ఒక మోడల్ స్కూల్, ఒ క కస్తూరిబా విద్యాలయం ఉండగా.. జెడ్పీఎస్ఎస్ బాలాపూర్, గూడ, కూర, లక్ష్మీపూర్, పెండల్‌వాడ, పిప్పర్‌వాడ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. జైనథ్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పిడుగు హరిప్రియ, కూరకు చెందిన భోగి అమూల్యలు 10 జీపీఏ సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో..



పద్మవార్ శ్రీనిధి

బజార్‌హత్నూర్: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని పద్మావార్ శ్రీనిధి 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఆదర్శ పాఠశాల విద్యార్థులు దర్శన్‌వాడ్ ఓంకార్ 9.7, కొళ్ళం హేమంత్‌రెడ్డి 9.5, అదానే ఐశ్వర్య 9.5 జీపీఏ సాధించారు. జాతర్ల మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు భరత్ 9.5, ప్రవీణ్ 9.5, దేగామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని మల్కన్ నందిని 9.5 జీపీఏ సాధించింది. మండలంలో 359 విద్యార్థుల పరీక్షలకు హాజరు కాగా.. 347 మంది ఉత్తీర్ణత సాధించారు.

క్రీడా పాఠశాలలో..

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర క్రీడా పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. నలుగురు 9.7 జీపీఏ సాధించగా, 8 జీపీఏ 13మంది, 7జీపీఏ10, 6 జీపీఏ ఐదుగురు విద్యార్థులు సాధించారు. జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యాదపూర్వకంగా కలిశారు. హెచ్ఎంను సత్కరించి అభినందించారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

ఆదిలాబాద్‌టౌన్: పదో తరగతి ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆదిలాబాద్ అర్బన్ కేజీబీవీలో చదువుతున్న సౌజన్య 9.8 జీపీఏ సాధించి తమ సత్తాను చాటింది. జిల్లాలో 17 కేజీబీవీలు ఉండగా తలమడుగు, నార్నూర్, ఇచ్చోడ, గాదిగూడ, బేలలోని ఐదు కేజీబీవీల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా బజార్‌హత్నూర్, గుడిహత్నూర్‌లో 84శాతం ఉత్తీర్ణత సాధించారు.

తాంసి: పదో తరగతి విద్యార్థులు సత్తా చాటారు. కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి చెందిన షెండే మనీషాతో పాటు నిపాని గ్రామానికి చెందిన గడ్డం దీప్తి 10 జీపీఏ సాధించారు. పాఠశాలకు చెందిన మరో ముగ్గురు విద్యార్థులు 9.8 జీపీఏ సాధించారు. తాంసి పాఠశాలలో జి.పల్లవి 9.5 జీపీఏ, పొన్నారి పాఠశాలకు చెందిన శృతి 9.2, గోట్కూరి పాఠశాలకు చెందిన గోన నవనీత 9.7, గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన వినాయక్ రావు 9.5, కేజీబీవీ పాఠశాలకు చెందిన గాయత్రి 9.0 జీపీఏ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

భీంపూర్ మండలంలో..

భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన అభినయ్ 9.7 జీపీఏ సాధించాడు. అర్లి(టి) పాఠశాలకు చెందిన బండి అక్షయ, రామెల్లి వంశీ 9.0 జీపీఏ సాధించగా, భీంపూర్ పాఠశాలకు చెందిన మడావి జగదీష్ 9.3 జీపీఏ సాధించాడు. అందర్‌బంద్ ఆశ్రమ పాఠశాల విద్యార్థి శివరాం 9.0, కేజీబీవీ భీంపూర్ విద్యార్థి పజక్త 9.5 జీపీఏ సాధించింది.



మనీషా



గడ్డం దీప్తి



వినాయక్ రావు

సర్కార్ విద్యార్థుల ప్రతిభ..

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బంగారుగూడ మోడల్‌స్కూల్‌లో శ్రీనిజకు 9.8 జీపీఏ. అదే పాఠశాలకు చెందిన మరో ముగ్గురు విద్యార్థులకు 9.7 జీ పీఏ సాధించారు. 9.5 జీపీఏ ఆరుగురికి, 9.3 జీపీ ఏ, 9.2 జీపీఏ ముగ్గురు చొప్పున, 9.0 జీఏపీలు తొమ్మిది మంది విద్యార్థులు సాధించారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ పాఠశాలలో..

జిల్లాలో జైనథ్, నర్సాపూర్, ఆదిలాబాద్, ఈదుల్లా సావర్‌గాం, జైనథ్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ సొసైటీ (ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్) పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన్నట్లు గురుకుల పాఠశాలల ఆర్‌సీవో గోపిచంద్ తెలిపారు. జిల్లాలోని ఆయా గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులు 10 జీపీఏ, 32 మంది విద్యార్థులు 9.8 జీపీఏ, 27 మంది విద్యార్థులు 9.7 జీపీఏ, 31 మంది 9.5 జీపీఏ, 20 మంది 9.3 జీపీఏ, 30 మంది 9.2 జీపీఏ, 20 మంది 9.0 జీపీఏ సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించిన్నట్లు ఆర్‌సీవో తెలిపారు.

వాఘాపూర్ పాఠశాలలో..

మావల మండలంలోని వాఘాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 12 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా.. అందులో 12 మంది ఉత్తీర్ణత సాధించి వందశాతం ఉత్తీర్ణతను సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

వందశాతం ఉత్తీర్ణత



వైష్ణవి

ఇచ్చోడ: పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కోకస్‌మన్నూర్, గిరిజన గురుకుల (బాలుర), కేబీబీవీ, మహాత్మాజ్యోతిబా పూలే, మైనార్టీ గురుకుల పాఠశాల, సాంఘిక సంక్షేమ, గిరిజన గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావు తెలిపారు. బోరిగామ జిల్లా పరిషత్ పాఠశాలలో 99 శాతం, గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో 98 శాతం, ఇచ్చోడ జిల్లా పరిషత్తు పాఠశాల్లో 84 ఉత్తీర్ణత సాధించిటన్లు పేర్కొన్నారు. ఇచ్చోడ పాఠశాల విద్యార్థి వైష్ణవి 10 జీపీఏ సాధించింది.

విద్యార్థుల విజయకేతనం



ఖుష్బు



సీతల్

నార్నూర్: గాదిగూడ మండలంలో మంగళవారం విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో అన్ని పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖుష్బు 9.3, సీతల్ 9.2, భాగ్యశ్రీ 9.2, కవిత 9.2, తిరుమల 9.2, వైష్ణవి 9.0, రజ్నానిది 9.0, కోమల్ 9.0 జీపీఏను సాధించారు. నార్నూర్ మండలంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాల, ఆశ్రమ పాఠశాల బాలికలు నార్నూర్, జెడ్పీ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో రాపల్లి ఆశన్న తెలిపారు.

బోథ్‌లో 97 శాతం



రసజ్ఞ



నక్షత్ర



తేజస్విని



సౌమ్య



వైష్ణవి



సంజన

బోథ్: పదో తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 97.06 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన 8 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. 10 జీపీఏ సాధించిన వారిలో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన నక్షత్ర, కావ్య, తేజస్విని, సౌమ్య, వైష్ణవి, సంజన, మోడల్ స్కూల్‌కు చెందిన రసజ్ఞ, సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థి రితికలు ఉన్నారు. మండలంలోని మొత్తం 19 పాఠశాలల్లో పది పాఠశాలలు వంద శతం ఉత్తీర్ణతను సాధించాయి.

ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రణీతరెడ్డి



వైష్ణవి



అంజలి



ప్రియమణి



కావేరి

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థి ఎ.ప్రణీతరెడ్డి 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. నేరడిగొండలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన జి.వైష్ణవి 9.5, టీటీడబ్ల్యూఆర్‌జేసీ బుగ్గారం పాఠశాలకు చెందిన బి.అంజలి 9.5, అదే పాఠశాలకు చెందిన ప్రియమణి 9.5, కావేరి 9.5 జీపీఏలు సాధించి ప్రతిభ కనబరిచారు. కుమారి పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, ఆ పాఠశాలకు చెందిన ఎం.సంజన 9.3 జీపీఏ, నేరడిగొండ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు అవినాష్, లహరిలు 8.8 జీపీఏ సాధించారు. వడూర్ పాఠశాల విద్యార్థులు పద్మావతి, హర్షిత, శ్రీనిధిలు 9.0 జీపీఏ సాధించారు. లఖంపూర్(జి) ఆశ్రమ పాఠశాలకు చెందిన రోషిక 9.3 జీపీఏ సాధించారు. కుంటాల(కె) ఆశ్రమ పాఠశాలలో ఎం.యోగిత 9.2 జీపీఏ, కొర్టికల్(కె) ఆశ్రమ పాఠశాలలో సీహెచ్ రాము 9.2 జీపీఏ సాధించినట్లు ఎంఈఓ భూమారెడ్డి తెలిపారు.

'ఎస్ఆర్' ప్రభంజనం



విద్యార్థులతో జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: పదో తరగతి ఫలితాల్లో ఎస్ఆర్ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. శ్లోక, హరిప్రియ, కావేరి, ద్రివిత, సుమిత్, రమేశ్, విఘ్నేష్ రెడ్డి, ప్రణవి, అభిజ్ఞ, విశ్వేష్‌రావు, పార్థు, అక్షర విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ క్రాంతికుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సత్తా చాటిన 'ఆదర్శ'



జాయేబాయే సాక్షి

గుడిహత్నూర్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 98.99 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జాయేబాయే సాక్షి 9.7 బీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జి.నిఖిత 9.3, జి.రింకల్ 9.2 జీపీఏ సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారు. మన్నూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మరాఠీ, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా.. షేక్ సారా 9.2 జీపీఏ సాధించింది.

కేజీబీవీ విద్యార్థుల హవా



విద్యార్థులతో ఎస్‌వో, సిబ్బంది

తలమడుగు: మండలంలోని సాయిలింగి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల పదో తరగతి విద్యార్థులు సత్తా చాటారు. వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సువర్ణ తెలిపారు. ఐదుగురు విద్యార్థులు అలేఖ్య, వైష్ణవి, వరసిద్ధి స్ఫూర్తి, శరణ్య 9 జీపీఏ సాధించారు. మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన వెల్మ హరిప్రసాద్ రెడ్డి పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు.

బేలలో 97.1శాతం



షేక్ ఆర్పియా



కృష్ణవేణి

బేల: మండలంలోని సిర్సన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి షేక్ ఆర్పియా, విజ్ఞాన్ పాఠశాల నుంచి సాయికిరణ్, వైశాలిలు 9.7 జీపీఏలు సాధించి మండల టాపర్‌లు నిలిచారు. బేల జెడ్పీహెచ్ఎస్ నుంచి కృష్ణవేణి 9.5 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలిచింది. కేజీబీవీ నుంచి సాక్షి, అంజలి, సాంగిడి జెడ్పీహెచ్ఎస్ నుంచి సమ్రిన్, శ్రీకాంత్‌లు 9.3 జీపీఏలు సాధించారు.

'హామీలు నెరవేర్చని వారికి బుద్ధి చెప్పాలి'

నేరడిగొండ: హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని సక్రియనాయక్ తండా, ఇస్పూర్, ఆరెపల్లి, బుర్కపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రాథోడ్ సజన్, అల్లూరి శివారెడ్డి, సాబ్లే నానక్ సింగ్, ప్రతాప్ సింగ్, గులాబ్ సింగ్, మద్దెల నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, జహీర్, భరత్, రమేష్ పాల్గొన్నారు.

బోథ్: ఆదిలాబాద్ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తడానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని నిగిని, కంటెగాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

హామీలు నెరవేర్చడంలో విఫలం

గుడిహత్నూర్: హామీలు నెరవేర్చడం కాంగ్రెస్ విఫమైందని మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమల్ గౌడ్ అన్నారు. మండలంలోని తోషంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలను మోసం చేసే పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న అనిల్ జాదవ్

పథకాలే ఆత్రం సక్కును గెలిపిస్తాయి

ఇచ్చోడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలే బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల్, తలమద్రి, మాన్కపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

గోడం నగేశ్‌ను గెలిపించాలి


బోథ్: ఆదిలాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ అన్నారు. మంగళవారం బోథ్ నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. బూత్‌స్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు.

గడప గడపకూ ప్రచారం

జైనథ్: మండలంలోని రాంపూర్‌లో ఎమ్మెల్యే పాయల్ శంకర్, బీజేపీ శ్రేణులతో కలిసి గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. ఉచిత రేషన్ బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి వివరించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి, గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోంది

గుడిహత్నూర్: బీజేపీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ విష ప్రచారం చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మణ్ కేంద్రే అన్నారు. మంగళవారం తోయగూడ, రాఘపూర్, బొర్రమద్ది గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

సంక్షిప్త వార్తలు

నేడు మే డే వేడుకలు

తాంసి: మండలంలోని గోట్కూరి గ్రామంలో బుధవారం మే డే వేడుకలు నిర్వహించనున్నట్లు ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక దేవిదాస్ తెలిపారు. గ్రామంలోని సీపీఐ కార్యాలయం వద్ద నిర్వహించే వేడుకలకు ప్రజా, కార్మిక సంఘాల నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డుపై విరిగిన చెట్టు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని బీర్సాయిపేట సమీపంలో ఉట్నూర్– మంచిర్యాల ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడడంతో రాకపోకలు నిలిచాయి. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులు వీయడంతో రోడ్డుకు అడ్డుగా చెట్టు విరిగి పడింది. సుమారు గంట పాటు వాహనాలు నిలిచాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఆర్థిక సాయం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులు బాలసాయి, డేవిడ్ రాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బాధిత కుటుంబాలకు రిమ్స్ వైద్యులు, మెడికోలు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి రూ.4లక్షల 4వేల చొప్పున ఆర్థిక సాయాన్ని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అందజేశారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, వైద్యులు ఇద్రీస్ అక్బానీ, హేమంత్ పాల్గొన్నారు.

పరామర్శ

ఎదులాపురం: ఏఐటీయూసీ నాయకుడు, సీసీఐ పరిశ్రమ అధ్యక్షుడు పట్టణంలోని తిర్పెల్లికి చెందిన తిరుమల రాజన్నను సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల బైపాస్ సర్జరీ శస్త్ర చికిత్స చేసుకున్న ఆయనను మంగళవారం పలకరించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ గ్యారంటీ స్కీములను అమలు చేస్తామన్నారు. అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

వృత్తి పట్ల గౌరవం కలిగి నిబద్ధతతో బాధ్యతాయుతంగా చేసిన సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని డిప్యూటీ డీఎంహెచ్‌వోం సాధన అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖలో పని చేస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన ఆఫీస్ సబార్డినేట్ మనపల్లి రమేశ్ దంపతులను డీఎంహెచ్‌వో కార్యాలయంలో సన్మానించారు. డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్‌రావ్, మధుసూదన్‌రావ్, సీహెచ్‌వోలు బాబూలాల్, ఆనంద్‌రావ్, సూపరింటెండెంట్ గోపి, శ్రీకాంత్, సునీత, ఇంద్రవేణి, కిరణ్, రాజు, డీపీవో అనిల్, గితేశ్, రమణచారి, తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుందాం

నేరడిగొండ: దేశానికి సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకుందామని బీజేపి నేరడిగొండ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని వాగ్దరి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. హిందూవుల చిరకాల స్వప్నమైన భవ్య రామ మందిరాన్ని కట్టించిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు.

'బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించండి'

గుడిహత్నూర్: బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంరం కోటేశ్వర్ అన్నారు. మంగళవారం మండలంలోని గురుజ, ఇస్రుగూడ, గోండ్‌హర్కాపూర్, బెల్లూరి, గర్కంపేట్, మల్కాపూర్, సీతాగోంది గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు ఆదివాసీల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు ప్రతీ గడపకు చేరుతాయన్నారు. పసుల చంటి, దౌలత్ రావ్, ఆత్రం మహేందర్, మెస్రం రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉద్యోగ విరమణ



సత్కరిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకాపూర్ గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించిన అసుర హన్మండ్లు యాదవ్ మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉద్యోగ విరమణ వేడుకలకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఉపాధ్యాయ, ఉద్యోగ, కుల సంఘాల నాయకులు హాజరై హన్మండ్లు విజయ యాదవ్ దంపతులను ఘనంగా సత్కరించారు.